## యువతీ యువకులు ఆత్మహత్య



**టి మీడియా, డిసెంబర్ 31,మిర్యాలగూడ:** నల్గొండ జిల్లా మిర్యాలగూడలో విషాదం చోటుచేసుకుంది. మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలోని 115 మైలు వద్ద ట్రాక్ పై రైలు కింద పడి యువతి, యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. రైల్వే సిబ్బంది సమాచారంతో ఘటన స్థలానికి చేరుకొని అధికారులు మృతదేహాలను పరిశీలించారు. మృతుల వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువతీ యువకులు భార్యాభర్తలా లేక ప్రేమికులా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హాండ్ గ్లవ్స్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం..

**సజీవదహనం**



**టి మీడియా, డిసెంబర్ 31,ముంబై:** మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో విషాదం చోటుచేసుకున్నది. ఔరంగాబాద్ లోని ఛత్రపతి శంభాజీ నగర్ ఉన్న హ్యాండ్ గ్లవ్స్ తయారీ కంపెనీలో తెల్లవారు జామున 2.15 గంటలకు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఆరుగురు కార్మికులు సజీవదహనమయ్యారు. పలువురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. భారీగా ఎగసిపడుతున్న మంటలను ఫైరింజన్ల సహాయంతో అదుపుచేశారు. అగ్నిప్రమాదం చోటుచేసుకున్న సమయంలో కూలీలంతా ఫ్యాక్టరీలోనే నిద్రిస్తున్నారని, మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో ఆరుగురు సజీవదహనం అయ్యారని అధికారులు తెలిపారు. మంటలు వ్యాపించిన సమయంలో ఫ్యాక్టరీలో 10 నుంచి 15 మంది ఉన్నారని వెల్లడించారు. మంటలు ఎలా అంటుకున్నాయనే విషయం తెలియాల్సి ఉందని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## కరెంటు షాక్ తో షాపు దగ్ధం

**ఆర్థిక సాయం అందజేసిన మాజీ మంత్రి**

**- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో వల్లబ్ నగర్ 23వ వార్డుకు చెందిన షాప్ ఓనర్ స్వప్న కిరాణం షాప్ లేడీస్ కార్నర్ కరెంట్ షాక్ వల్ల షాపు కాలిపోవడం జరిగింది. వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు మాజీ మంత్రి చిన్నారెడ్డి కి సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకొని కాలిపోయిన షాపును పరిశీలించి ఆర్డిఓ కు సమాచారం ఇచ్చి ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చి వారికి ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు నాగరాజు షాపు ఓనర్ స్వప్నకు బియ్యం ఆర్థిక సాయం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మాజీ పట్టణ అధ్యక్షులు డి కిరణ్ కుమార్, అడ్వకేట్ వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, రాగి వేణు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి బాబా, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగి అక్షయ్, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, గోపాల్పేట్ మండల్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, అబ్దుల్లా, మెంటపల్లి రాములు, డి విజయ్, వెంకటేష్, సందీప్, నందిమల్ల రాముడు, ఎండి మోబిన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని 'క్రూరత్వం ' బాధ కలిగించింది : రాహుల్ గాంధీ

**టీ మీడియా, డిసెంబర్ 31, న్యూఢిల్లీ :** రెజ్లర్లపై ప్రధాని మోడీ క్రూరంగా వ్యవహరిస్తున్నారని ఆదివారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ప్రధాని దేశ సంరక్షకుడని, రెజ్లర్ల పట్ల ఆయన ఈ విధంగా క్రూరత్వం చూపడం బాధ కలిగించిందని అన్నారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌పై కఠిన చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ ప్రముఖ రెజ్లర్ వినేష్ ఫోగాట్ ఖేల్ రత్న, అర్జున అవార్డులను కర్తవ్యపథ్‌లోని పేవ్‌మెంట్‌పై విడిచిపెట్టిన సంగతి తెలిసిందే. తన పతకాలను ప్రధానికి అందించేందుకు వినేష్ ఫోగాట్ బయలుదేరిన వీడియోను పోస్ట్ చేస్తూ రాహుల్ స్పందించారు.'దేశంలోని ప్రతి కూతురికి ఆత్మ గౌరవమే మొదటి ప్రాధాన్యం. ఆ తర్వాతే ఏదైనా పతకం, గౌరవం వస్తాయి. ఈ ధీర వనితల కన్నీళ్ల కంటే 'బాహుబలి'గా ప్రకటించుకునే వారి నుంచి కలిగే రాజకీయ ప్రయోజనాలు ఎక్కువయ్యాయా? యావత్ దేశానికి ప్రధానమంత్రి సంరక్షకుడు. ఆయన వైపు నుండి ఇటువంటి క్రూరత్వం చూస్తుంటే బాధ కలుగుతోంది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.తనకు వచ్చిన ఖేల్‌రత్న, అర్జున అవార్డులను వెనక్కి ఇచ్చేయాలని నిర్ణయించుకున్న వినేశ్ ఫొగాట్.. వాటిని ప్రధాని మోడీకి అందజేసేందుకు శనివారం కర్తవ్యపథ్ వెళ్లారు. అయితే పోలీసులు ఆమెను అడ్డుకోవడంతో వాటిని కర్తవ్యపథ్ వద్ద వదిలేశారు. బ్రిజ్‌భూషణ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడిగా ఎన్నికవడాన్ని నిరసిస్తూ.. అవార్డులను వెనక్కి ఇచేస్తామని వినేష్ ఫోగాట్ గతంలో ప్రకటించారు. రెజ్లర్లు న్యాయం కోసం పోరాడుతున్నప్పుడు అవార్డులు, సన్మానాలు అర్థరహితమని పేర్కొన్నారు.



## వైసీపీ టికెట్ కోసం తండ్రీకొడుకుల పంచాయితీ..

**-పార్టీ శ్రేణుల్లో హైటెన్షన్.**

**టి మీడియా, డిసెంబర్ 31,అమలాపురం:** వైసీపీ టికెట్ విషయంలో తండ్రీకొడుకుల పంచాయితీ పీక్స్‌కి చేరినట్టే కనిపిస్తోంది. ఇన్‌ఛార్జ్‌గా తనకే బాధ్యతలు ఇచ్చారంటూ మంత్రి విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్ ఇప్పటికే ప్రచారం మొదలు పెట్టేశారు. అమలాపురంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు కనిపిస్తున్నాయి. అయితే, ఈ వివాదంపై తొలిసారిగా నోరు విప్పారు విశ్వరూప్. డౌట్ లేదు.. తానే పోటీస్తున్నానంటూ క్లారిటీ ఇచ్చారు. పనితీరును బట్టే టికెట్‌లు ఇస్తారని.. అమలాపురంలో పోటీ చేసేది తానేనంటూ పేర్కొన్నారు. 175 సీట్లు గెలవాలనేదే సీఎం జగన్ లక్ష్యమని, ఎవరికైనా టికెట్ కాదంటే వారికి మరో రూపంలో పదవులు వస్తాయని విశ్వరూప్ పేర్కొన్నారు. ఈ టర్మ్ తనదేనంటూ కాన్ఫిడెంట్‌గా చెప్పారు.

అధిష్టానం ఇప్పటికే మంత్రి తనయుడు శ్రీకాంత్ పేరును ఖరారు చేసిందంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. ఇవాళో, రేపో అధికారిక ప్రకటన వస్తుందంటున్నారు. అయితే, మంత్రి విశ్వరూప్ మాత్రం పోటీ చేసేది తానేనంటున్నారు. ఇది క్యాడర్‌ను కాస్త గందరగోళానికి గురి చేస్తోంది. తండ్రీ కొడుకుల మధ్య విభేదాలు స్పష్టంగా బయటపడడంతో.. శ్రీకాంత్ తీరుపై విశ్వరూప్ సన్నిహితులు, ముఖ్యనేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ శ్రీకాంత్‌కే టికెట్ ఇస్తే కనుక తాము ఇస్తే సహకరించేది లేదని విశ్వరూప్ వర్గం చెప్తోంది. అయితే, వీటిని పట్టించుకోకుండా కుమారుడు మాత్రం తన పని తాను చేసుకుపోతున్నారు.కుటుంబంలో విభేదాల విషయం బయటకు రావడంతో విశ్వరూప్ ఆచితూచి మాట్లాడుతున్నారు. కుమారుడికి టికెట్ అనే విషయాన్ని ప్రస్తావించకుండా.. పోటీలో తానే ఉంటానంటూ చెప్తున్నారు. పెద్దాయనే పోటీలో ఉంటున్నారు కాబట్టి కన్ఫ్యూజన్ వద్దనేలా ఆయన క్యాడర్‌కి మెసేజ్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

# తెలంగాణ ఆర్టీసీ ఫ్యామిలీ టిక్కెట్లు నిలిపివేత




**టి మీడియా, డిసెంబర్ 31హైదరాబాద్ :** తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు కీలకమైన అప్‌డేట్‌ను అందించింది. మహాలక్ష్మి పథకం వల్ల ప్రయాణికుల రద్దీ పెరిగిన నేపథ్యంలో %ా% గ్రేటర్ హైదరాబాద్‌లో జారీ చేసిన ఫ్యామిలీ-24, టీ-6 టిక్కెట్లను ఉపసంహరించుకోవాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు జనవరి 1, 2024 నుంచి ఫ్యామిలీ-24, టీ-6 టిక్కెట్లను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. "ఫ్యామిలీ-24, టీ-6 టిక్కెట్లు జారీ చేయాలంటే కండక్టర్లు వారి గుర్తింపు కార్డులను చూడాలి. ప్రయాణికులు తమ వయస్సును నమోదు చేసుకోవాలి. మహాలక్ష్మి పథకం వల్ల రద్దీ పెరగడంతో కండక్టర్లు ఫ్యామిలీ-24, టీ-6 టిక్కెట్లు ఇచ్చేందుకు చాలా సమయం తీసుకుంటున్నారు. దీంతో ప్రయాణ సమయం సేవలు కూడా పెరుగుతున్నాయి. "అసౌకర్య కారణాల దృష్ట్యా కుటుంబ-24 మరియు టి-6 టిక్కెట్లను ఉపసంహరించుకోవాలని సంస్థ నిర్ణయించింది. ఈ టిక్కెట్లు సోమవారం (జనవరి 1, 2024) నుండి జారీ చేయబడవు" అని టిఎస్ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ప్రకటించారు.

**ఆటో డ్రైవర్ల ఆవేదన ॥ా.**

%ఇక మరోవైపు తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడాన్ని ఆటో డ్రైవర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ మహాలక్ష్మి పథకం వల్ల తమ జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ సిబ్బందిపై ఆటో డ్రైవర్లు శత్రువులుగా చూసి వారిపై దాడి చేస్తున్నారు. అయితే కొత్తగూడెంలో బస్సు డ్రైవర్‌పై ఆటో డ్రైవర్లు దాడి చేయడం, భద్రాచలంలో మహిళా కండక్టరును ప్రయాణికులు దూషించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.

**టిఎస్ఆర్‌టిసి ఎండీ సజ్జనార్ సీరియస్**

ఈ ఘటనలపై టిఎస్ఆర్‌టిసి ఎండీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఆర్టీసీకి బ్రాండ్ అంబాసిడర్లు అయిన సిబ్బందిని దూషించడం, దాడులు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలను ఆర్టీసీ ఏమాత్రం సహించదని వార్నింగ్ ఇచ్చారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికే కొందరు అధికారులు స్థానిక పోలీస్టేషన్లలో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. డ్రైవర్లపై, కండెక్టర్లపై దాడి చేస్తే ఏ మాత్రం సహించేది లేదని అన్నారు. ఇప్పటికైనా ఆటో డ్రైవర్లు సహనం పాటించాలని కోరారు. మాటిమాటికి ఇదే రిపీట్ అయితే.. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన విషయం తెలిసిందే.

## గోపాలరావు చెరువును పరిశీలించిన ఇరిగేషన్ శాఖ అధికారులు



**టి మీడియా, డిసెంబర్ 31, మేళ్ళ చెరువు :** మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన గోపాలరావు చెరువు పరిసర ప్రాంతాలను ఇరిగేషన్ శాఖ అధికారులతొ కలిసి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు కొట్టె సైదేశ్వరావు పరిశీలించారు. గోపాలరావు చేరువు, ఎన్ఎస్పీ కాలవలోకి కృష్ణానది బుగ్గ మాదారం నుంచి లిఫ్ట్ ద్వారా నీళ్లను తీసుకొని రావడం కోసం జిల్లా ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి మేళ్లచెరువు కొట్టె సైదేశ్వరరావు గోపాల్ రావు చెరువు పరిసర ప్రాంతాలను పర్యవేక్షించడం జరిగింది. వీరితోపాటు మండల కాంగ్రెస్ నాయకులు రంగిశెట్టి సైదయ్య చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, దొండపాడు మాజీ సర్పంచ్ డిడి రామయ్య , గోపిరెడ్డి పుల్లారెడ్డి యువ నాయకులు కొట్టే మాధవరావు, వార్డ్ మెంబర్ శివంగుల రామ నరసయ్య, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- డాక్టర్ రమేష్ ఎంబిబిఎస్**



**టీ మీడియా, డిసెంబర్ 31, మహానంది:** మహానంది మండలం గాజులపల్లె గ్రామ ప్రజలకు డాక్టర్ రమేష్ ఎంబిబిఎస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో కొత్త ఆశలు, కొత్త ఆశయాలు, కొత్త అవకాశాలు, సరికొత్త ఆనందాలతో ప్రజలందరి జీవితాలు నిండి పోవాలని, ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలని, మంచి ఆరోగ్యం అందించాలని ఆయన ఆకాంక్షించారు. 2024 ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని, ఎల్లవేళలా మంచి జరగాలనే ఆకాంక్ష వెలిబుచ్చారు.నూతన సంవత్సరంలో ప్రజలందరికి మంచి జరగాలని కోరుకున్నారు.

## కొత్త సంవత్సరం అనాథ పిల్లల్లో వెలుగును నింపాలి

**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :** కొత్త సంవత్సరం అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అభిప్రాయపడ్డారు. సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను చిట్యాల సమీపంలోని చేయూత అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఏదో కారణం వల్ల అనాథలుగా మిగిలిన పిల్లలను అక్కున చేర్చుకుని ఆదరించాల్సిన బాధ్యత ఈ సమాజంపై ఉందని,వారి జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం కూడా మనదే అని అన్నారు. కొత్త సంవత్సరం ఈ పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంపొంది,మంచి భవిష్యత్తుకు బాటలు పడాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పలుస శంకర్ గౌడ్ అనాథ పిల్లలచేత కేక్ కోయించి వారికి తినిపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రేడియంట్ హై స్కూల్ డైరెక్టర్ రాములు యాదవ్ అనాథ ఆశ్రమానికి రెండువేల ఐదువందల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక ప్రతినిధులు సాహితీవేత్తలు జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్,బండారు శ్రీనివాస్,గాయకుడు రామిరెడ్డి, ఆదాం రాజ్ ,ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న డా. జి.చిన్నారెడ్డి




**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :** పెబ్బేరు మండలం ఈర్లదిన్నె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి మనవరాలు బర్త్డే ఫంక్షన్ లో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి , ఆశీర్వదించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్దన్ రెడ్డి,మాజీ వనపర్తి పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ ,బిసి సెల్ అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు,మాజీ సర్పంచ్ నరేందర్,ఎస్టి సెల్ అధ్యక్షులు రాజు నాయక్,ఎల్లన్న, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దివాకర్ యాదవ్,రాగి అక్షయ్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, గోపాల్ పెట కార్యదర్శి జిల్లేల ప్రవీణ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధిపై కౌన్సిలర్లతో సమీక్ష

**- కష్టకాలములో పార్టీకి అండగా నిలబడుదాం**

**- మాజీ మంత్రి**



**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :** ప్రజలకు జవాబదారీగా,బాధ్యతగా పనిచేద్దాం.మిగిలిపోయిన రోడ్ల విస్తరణ యుద్ధప్రాతిపాదికన పూర్తి చేయండి. సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి ఆదివారం నిరంజన్ రెడ్డి మునిసిపల్ కౌన్సిలర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణములో మనం మంజూరు చేయించిన నిధులు వినియోగిస్తూ అభివృద్ధి కొనసాగే విధంగా కౌన్సిల్ కృషి చేయాలని, పిలుపునిచ్చారు. ప్రజలు మనకు అండగా నిలుస్తూ కేవలం 1.7శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు.ఎవ్వరు కూడా నిరాశ, నిస్పృహలకు తావు ఇవకుండా రెట్టించిన ఉత్సాహంతో ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపనిచ్చారు.అందరం కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ ప్రతిష్ట కోసం అహర్నిశలు కృషి చేద్దామని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో చైర్మెన్, వైస్ చైర్మన్ గట్టు యాదవ్,వాకిటి. శ్రీధర్,పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారు.కృష్ణ, భువనేశ్వరి, పి.మహేష్,పాకనాటి.కృష్ణ, కంచె.రవి,నక్క.రాములు,జంపన్న,బాషా నాయక్,నాయకులు ఉంగులము. తిరుమల్ల్, కృష్ణ,ప్రేమ్ నాథ్ రెడ్డి,రమేష్ నాయక్,వినోద్,రహీమ్, గోపాల్ యాదవ్, నాగన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో నూతన సంవత్సర సంబరాలు

**- ప్రిన్సిపాల్ రుక్మేందర్**




**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :** గోపాల్ పేట్ మండలం కేంద్రంగా లలితా పబ్లిక్ స్కూల్ లో పాఠశాల చిన్నారులు 2023 కు వీడ్కోలు , స్వాగతం 2024 ను వింత చదరాల గణిత గణన ఆధారంగా తయారు చేయటం జరిగింది. పాఠశాల చిన్నారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు డ్రాయింగ్ రూపంలో చిత్రించటం జరిగింది. పాఠశాల చిన్నారులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తేలియజేసి ఆనందంతో ఆనంద పరవశాలతో వీడ్కోలు 2023 , స్వాగతం 2024 అంటూ కేరింతలతో గంతులేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మేందర్ మాట్లాడుతూ నూతన సంవత్సర మా, ప్రభాత కిరణాల ఉషోదయమా, కొత్త ఆశల నిత్య వసంతమా, నిత్య తోరణాల ప్రభోదమా, పరిమళాలు వెదజల్లే సుగందమా, కాలం యావనికపై మరో మజిలీ కి శ్రీకారమా, కొత్త సంవత్సర మా స్వాగతం, నిత్య వసంతమా సుస్వాగతం అంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మేందర్, కరస్పాండెంట్ రాములమ్మ, టీచర్లు శివ, సునిత, పుష్పలత, రజిత, లక్ష్మి మరియు అత్యధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## ఖైదీకి కొవిడ్ పాజిటివ్.

**-పెరుగుతున్న కేసులు**

**టి మీడియా, డిసెంబర్ 31,రాజమహేంద్రవరం:** ఆంధ్రప్రదేశ్‌లో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. కొత్తగా విజఅంభిస్తున్న వేరియంట్ కొవిడ్ కేసులతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ముందుస్తు చర్యలు తీసుకుంది. ప్రస్తుతం ఏపీలో 90కి పైగా కేసులు నమోదు అయ్యాయి.రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఖైదీగా శిక్ష అనుభవిస్తున్న కాకినాడ ప్రాంతానికి చెందిన 67 ఏండ్ల వఅద్ధుడికి కొవిడ్ పాజిటివ్ సోకింది. ఈనెల 17న జలుబు, జ్వరం, దగ్గుతో బాధపడుతుండడంతో అతడిని జైలు ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించారు. 19న జ్వరం ఎక్కువ కావడంతో జీజీహెచ్‌కు తరలించి ఆర్టీపీసీఆర్ పరీక్ష నిర్వహించి ల్యాబ్‌కు పంపారు. అక్కడి నుంచి వచ్చిన ఫలితాల్లో కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో ఆసుపత్రి ఐసోలేషన్ వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతడు కోలుకుంటున్నాడని వైదులు తెలిపారు.రెండు రోజుల క్రితం శ్రీసత్యసాయి జిల్లాలో 87 సంవత్సరాల వృద్ధుడు ఓపెన్ హార్ట్ సర్జరి జరిగింది. అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కొవిడ్ బారిన పడి మరణించిన మొదటి కేసుగా ఏపీ వైద్య రికార్డులో నమోదయ్యింది.




## ఉపాధ్యాయల బదిలీలు, పదోన్నతులకు వెంటనే షెడ్యూల్ ప్రకటించాలి

**- టిఎస్ యటిఎఫ్ డిమాండ్**

**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :** విద్య రంగంలో నూతనంగా ప్రవేశపెట్టిన ఉన్నతి, ఎఫ్ఎల్ఎన్ ,ఎఫ్ఆర్ ఎస్ విధానాలను ఉపసంహరించుకోవాలని టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో జరిగిన అనంతరం జిల్లా అధ్యక్షులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా రంగంలో తెచ్చిన ఈ విధానాలతో ఉపాధ్యాయులపై అదనపు భారం పడుతుందని, విద్యార్థులకు సకాలంలో పాఠ్యాంశాలు పూర్తి చేయడం తీవ్ర ఇబ్బందులు కలుగుతుందన్నారు.రోజు పాఠ్యప్రణాళికలు, టీచింగ్ డైరీలు రాయడం, వలన అనుకున్న స్థాయిలో పాఠ్యాంశాలు పూర్తికావడం లేదని అన్నారు. ఎఫ్ఆర్ఎస్ మరో ఇరవై నిమిషాలు సమయం వృదా అవుతుందని ఆశించిన ఫలితాలు రావడం లేదని తెలిపారు. అదేవిధంగా ఆగిపోయిన బదిలీలు పదోన్నతులకు వెంటనే షెడ్యూల్ ప్రకటించాలని,ఆయ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల కోసం మెగా డిఎస్ సి ప్రకటించాని,అందాకా విద్యా వాలంటీర్లను నియామకం చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి రామానుగౌడ్బ బి.వెంకటేష్, తిమ్మప్ప, హనుమంతు , మురళి, లక్ష్మణ్ గౌడ్, వెంకటయ్య, వెంకటేష్, కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని**



**టీ మీడియా, డిసెంబర్ 31, మహానంది:** మహానంది మండల ప్రజలందరికి మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలుగాలని ఆకాంక్షించారు.నూతన సంవత్సరంలో మరింత పట్టుదల, అవిరళ కృషితో ఎలాంటి సవాళ్లనైనా దీటుగా ఎదుర్కొని, విజయాలను కైవసం చేసుకోవాలని,నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునందించే సంవత్సరం కావాలని కోరుకుంటూ మహానంది మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు మహానంది మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని తెలియజేశారు.




## "ఖని" ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక

**టీ మీడియా, డిసెంబర్ 31, గోదావరిఖని :** గోదావరిఖని ప్రెస్ క్లబ్ అనుబంధంగా కొనసాగుతున్న ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికలు ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో అధ్యక్షుడు పూదరి కుమార్ సారథ్యంలో ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. సభ్యుల అభిప్రాయం మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భైరం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మామిడి సత్యనారాయణ, కోశాధికారిగా మిక్కిలి శ్రీనివాస్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా ఆవుల కృష్ణ, చందుపట్ల తిరుపతిరెడ్డి, సహాయ కార్యదర్శిగా జాన్ సుందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆకునూరి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కొత్త కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దొబ్బల చంద్రశేఖర్, ఆరెల్లి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



**- పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక**

**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :**

ఎప్పటి కప్పుడు జీవితం కొత్తగా ఉండాలంటే ఎప్పటి బాధల్ని అప్పుడే మరిచిపోవాలి, ఎక్కడి సమస్యలని అక్కడే పరిష్కరించుకోవాలి, చిన్న చిన్న సంతోషాలను పోగు చేసుకుంటూ చిరునవ్వుతో బ్రతకాలి..అంతకు మించిన సంతృప్తి ఇంకెక్కడా దొరకదు.మనిషి జీవితంలో ఎంతటి నిరాశ, నిస్పృహలతో ఉన్న కూడా ఎక్కడో అక్కడ కొంతమేర ఆశతో, ఆలోచనతో ముందుకెళ్లి ఉన్నత స్థితికి చేరాలే కానీ ఆగిపోతే ఒరిగేదేమీ ఉండదు.ఉన్నత స్థితి అంటే సంపద మెండుగా ఉన్న స్థితి కాదు సంతృప్తి నిండుగా ఉన్న స్థితి,సంతోషం దండిగా ఉన్న స్థితి.

నూతన సంవత్సరంలోకి నూతన వస్త్రాలు, నూతన అలంకరణలతో కాకుండా నూతన హృదయం, నూతన ఆలోచనలతో నూతన వాగ్దానాలతో ప్రవేశిద్దాం. సన్నిహితులు, స్నేహితులు, కవులు, కళాకారులు, ఉద్యోగులకు ఉపాధ్యాయులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి సన్మానం

**టీ మీడియా, డిసెంబర్ 31, పెద్దపల్లి :**



పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, పెద్దపల్లి శాసనసభ్యులుగా ఎన్నికైన సందర్భంగా చింతకుంట విజయరమణ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు. చేసిన అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విజయరమణా రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులకు, వైశ్య సంఘ అభ్యున్నతికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవనాలను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే

**టీ మీడియా, డిసెంబర్ 31, పెద్దపల్లి :**



పెద్దపల్లి సుల్తానాబాద్ మండలంలోని కోదురుపాక గ్రామంలో నూతనంగా నిర్మించిన %=ఖ=దీూచీ, ్గూూ, ాణఖీ% 12.50 లక్షల రూపాయల నిధులతో అంగన్ వాడి, %వీ+చీ-=జు+ూ, =ఖ=దీూచీ ఒ ఈూ% 25 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కోదురుపాక గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అన్ని రకాలుగా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని, పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రజలందరూ "ప్రజా పాలన" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు అధికారులందరూ పూర్తి బాధ్యత వహించి ప్రజలందరికీ సహకరించాలని సూచనలు చేశారు. రానున్న రోజుల్లో పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాష్ రావు, ఎంపీపీ,గ్రామ సర్పంచ్ దేవరనేని సాగర్ రావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, దానాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్ ఎంపీటీసీలు మండల రమేశ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పన్నాల రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భుష్ణవేన రాజ గౌడ, శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ వాసిరెడ్డి



**టీ మీడియా, డిసెంబర్ 31, ఖమ్మం :**

టీటీడీపీ ఉపాధ్యక్షులు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథంఆదివారం ఉదయం హైదరాబాదులో ప్రజాభవనం లో రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి ఆర్థిక,ప్రణాళిక విద్యుత్ శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క ని తెలంగాణ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తన కుటుంబ సభ్యులు కుమారుడు డాక్టర్ వాసిరెడ్డి సతీష్, కుమార్తె డాక్టర్ బగ్గవీటి సమతల తో కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు చెప్పి హృదయపూర్వకంగా అభినందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## 16వ ఆర్థిక సంఘం అధ్యక్షుడిగా అరవింద్ పనగారియా

**టీ మీడియా, డిసెంబర్ 27,న్యూఢిల్లీ :**



నీతి ఆయోగ్ మాజీ వైస్ చైర్మన్, కొలంబియా యూనివర్శిటీ ప్రొఫెసర్ అరవింద్ పనగారియాను 16వ ఆర్థిక సంఘం అధ్యక్షుడిగా నియమించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులను కేంద్ర ఆర్థిక శాఖ ఆదివారం విడుదల చేసింది. కమిషన్ సభ్యుల పేర్లను తర్వాత ప్రకటిస్తామని తెలిపింది. గతంలో రెవెన్యూ శాఖల జాయింట్ సెక్రటరీగా ఉన్న రిత్విక్ రంజనం పాండేని ప్యానెల్ సెక్రటరీగా ఇప్పటికే నియమించినట్లు సమాచారం. ఈ నిబంధనలను నవంబర్ 29న కేంద్రం ఆమోదించిన సంగతి తెలిసిందే. 2026 ఏప్రిల్ నుండి ప్రారంభం కానున్న ఐదేళ్ల కాలానికి కేంద్రం, రాష్ట్రాల మధ్య టాక్స్ రెవిన్యూ వాటాలను ఆర్థిక సంఘం నిర్ణయిస్తుంది. ప్రణాళికా సంఘం స్థానంలో వచ్చిన నీతి ఆయోగ్‌కి 2015 నుండి 2017 వరకు పనగారియా మొదటి వైస్ చైర్మన్‌గా బాధ్యలు చేపట్టారు. ఎన్‌కె సింగ్ అధ్యక్షతన 2017 నవంబర్‌లో 15వ ఆర్థిక సంఘం ఏర్పాటు చేసినపుడు, దాని రిఫరెన్స్ నిబంధనలను సవరించారు. 2019 చివరలో పదవీకాలాన్ని ఆరేళ్లకు కేంద్రం పొడిగించింది. ప్యానెల్ రెండు నివేదికలను సమర్పించడాన్ని తప్పనిసరి చేసింది.

## స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఎస్ఐ శ్రీనివాస్

**టీ మీడియా, డిసెంబర్ 31, పెద్దపల్లి బ్యూరో :**



కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని గంగారం గ్రామంలోని ప్రధాన చౌరస్తా వద్ద వాహన ధ్రువ పత్రాలు, తనిఖీ చేస్తూ మధ్యపానం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా విధిస్తున్నమ్మన్నారు. అలాగే యువకులు మద్యపానం సేవించి ఎలాంటి ప్రమాదాలు గురి కావద్దని, న్యూ ఇయర్ వేడుకలను శృతి మించకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కలుగచేసిన కఠిన చర్యలు తప్పవని, కేసు నమోదు చేసి, జైలుకు పంపడం జరుగుతుందని ఎస్ ఐ శ్రీనివాస్ అన్నారు.

## బంగారు పతకం సాధించిన

## మదనాపురం గురుకుల విద్యార్థి

**టీ మీడియా, డిసెంబర్ 31, చిన్నంబావి:**



చిన్నంబావి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన బండారు రమణమ్మ,వెంకటేష్,లా కుమారుడు ధనుష్, వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రం లోని గురుకుల పాఠశాల లో 9వ తరగతి చదువుతున్నాడు.ఇటీవల రాష్ట్ర స్థాయి జుంకాన సంస్థ తరఫున హైదరాబాద్ లో శనివారం నాడు జరిగిన స్టేట్ లెవెల్ అండర్ 13, వంద మీటర్స్ రన్నింగ్,వంద మీటర్స్ లాంగ్ జంప్, ఐజంపు,షాట్ ఫుట్, కాంపిటీషన్ లో ఒక గోల్డ్ మెడల్, ఒక సిల్వర్ మెడల్, సాధించారు.మెడల్ సాధించిన బండారు ధనుష్‌ను జుంకాన సంస్థ ప్రతినిధులు అభినందించారు.ఈ సందర్భంగా సంస్థ యజమాన్యం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ధనుష్‌ను ఆదర్శంగా తీసుకొని చదువు తో పాటు క్రీడా రంగంలో కూడా ముందుకు వెళ్లాలని వారు అన్నారు.

# స్కూల్ శానిటేషన్ కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి



**- సిఐటియు**

**టీ మీడియా, డిసెంబర్ 31, చింతూరు :**

ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్లుగా పని చేస్తున్నటువంటి కార్మికులకు గత ఆరు నెలల నుండి వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, వారితో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటూ వారికి సక్రమంగా జీతాలు చెల్లించడం లేదని తక్షణమే శానిటేషన్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, శాంటేషన్ పరికరాలు ప్రభుత్వమే పంపిణీ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఆదివారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రాంగణంలో జరిగిన శానిటేషన్ కార్మికుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోకి వస్తున్నటువంటి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా పాఠశాల ఆవరణను, మరుగుదొడ్లను శుభ్రం చేస్తూ పాఠశాలను ఆరోగ్యవంతంగా ఉంచుతున్న శానిటేషన్ కార్మికుల పట్ల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నెలలు తరబడి జీతాలు పెండింగ్లో ఉంచడంతో పాటుగా శానిటేషన్ పరికరాలను కూడా పంపిణీ చేయడం లేదని, నెలకు 6000 పడాల్సిన జీతం 3000, 4000 గా పడుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వం వీరితో వెట్టిచాకిరి చేయించుకుంటూ రోజుకు మూడుసార్లు పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేయిస్తున్న ప్రభుత్వం నెల నెల వారికి వేతనాలు చెల్లించే దానిలో చిత్తశుద్ధి లేదని అన్నారు. ఇప్పటికైనా తక్షణమే శానిటేషన్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, శానిటేషన్ పరికరాలు పంపిణీ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ప్రతి నెల 5 వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం 25 మందితో శానిటేషన్ కార్మికుల మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా జయలక్ష్మి, అధ్యక్షులుగా సుబ్బమ్మ, కోశాధికారిగా సురేష్ ని ఎన్నుకోవడం జరిగింది. సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్ , రంగమ్మ, సుబ్బలక్ష్మి,జయ,సుజాత, సురేష్, దేవి, మార్కమ్మ, రాజమ్మ, సత్తెమ్మ, శైలజ, రోహిణి, కమల, అరుణ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలి



**పోలిశెట్టి ప్రతాప్**

**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా ఉద్యమించిన విద్యార్థి సంఘాల ఉద్యమకారులను ప్రభుత్వం వెంటనే గుర్తించాలని, పోలిశెట్టి ప్రతాప్ ప్రభుత్వాన్ని కోరారు. కేవలం జైలుకు, వెళ్లిన కేసులు ఉన్నవారినే ఉద్యమకారులుగా ప్రభుత్వం గుర్తించడం, వల్ల శాంతియుతంగా దీక్షలు, ధర్నాలు, సడక్ బంద్, వుంటావార్పు, రైలు రోకోలు, కలెక్టరేట్ ముట్టడి చేసిన వారికి అన్యాయం చేసినట్లు అవుతుంది. గ్రామంలో మండలంలో జిల్లా సమావేశాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం ఉద్యమకారుల పథకాల జాబితాలో చేర్చాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

## అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

**టీ మీడియా, డిసెంబర్ 31, మహానంది:**



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కార్యకర్తలు ఆయాలు మహానందిలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 20 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కి అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి తెలియజేయమని డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్ ) క్యాలెండరు ను ఆవిష్కరించిన



**- పెద్దపల్లి ఎమ్మెల్యే**

**టీ మీడియా, డిసెంబర్ 31, పెద్ద పల్లి :**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని, తపస్ క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు దేశం పట్ల గౌరవం, భక్తిని పెంపొందించే విధంగా జాతియ భావాలను కల్గి వున్న తపసు లాంటి ఉపాధ్యాయ సంఘాల అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ పక్షాన ఉపాధ్యాయుల వృత్తి పరమైన,విద్యారంగ సమస్యలపై వినతిపత్రం అందజేయడం పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికుల నియామకం, విద్యా వాలంటీర్లను నియమించి బదిలీ చేయబడిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, సీపీఎస్ ను రద్దు పరిచి %ఉూూ% ను పునరుద్ధరించాలని, పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చూడాలని, నిలిచి పోయిన బదిలీల, పదోన్నతుల షెడ్యూల్ ను కొనసాగించాలని,317 జీ.వో ద్వారా స్థానికతను కోల్పోయిన వారికి తిరిగి వారి స్థానికతను పొందే విధంగా చూడాలని, మూడు పెండింగ్లో ఉన్న డిఏ లను మంజూరు చేయాలని, సాధ్యం అయినంత తొందరగా పిఆర్సి ని వర్తింప చేసి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మీ వంతుగ కృషి చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళవలసిందిగా అందరూ కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాస్ రావు, రాష్ట్ర బాధ్యులు ఎలగం కనుకయ్య, లింగం శ్రీనివాస్, జగన్,జిల్లా ఆర్థిక కార్యదర్శి రామేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు ఉమాపతి రెడ్డి, దిలీప్, అంజయ్య,దశరథ రెడ్డి, జిల్లా కార్యదర్శులు నరేష్ రెడ్డి,రఘోత్తం రెడ్డి, సదానందం, ఉమాశంకర్, మూల శ్రీనివాస్, సురేష్ వివిధ మండలాల అధ్యక్షులు అనిల్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, గణేష్, రవీందర్, వివిద మండలాల ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్ రెడ్డి,పవన్,వీరస్వామి,వెంకన్న,కిరణ్,మహేందర్, మనోహర్, సిద్దు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**టీ మీడియా, డిసెంబర్ 31, మధిర :**

నూతన సంవత్సరం 2024 లోకి (సోమవారం) నేడు అడుగుపెడుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది.. కొత్త ఆశలు.. కొత్త కోరికలు.. కొత్త లక్ష్యాలు.. కొత్త ఆశయాలు.. కొత్త నిర్ణయాలు.. కొత్త వేడుకలు.. కొత్త ఉత్సాహం మీతో కలకాలం ఉండాలని కోరుకున్నారు. 2024లో ఇంటింటా ఆనందాలు, ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని, తెలంగాణలోని అన్ని సామాజిక వర్గాలు సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా కాంగ్రెస్ ఇందిరమ్మ పాలన ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజలతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి



**- జూపల్లి కృష్ణారావు**

**టీ మీడియా, డిసెంబర్ 31, చిన్నంబావి:**

చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామానికి మొదటి సారి విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు,కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.గ్రామ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన గ్రామం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామీ వారి ని దర్శించుకున్నారు.అనంతరం మంత్రి నీ ఆలయ అర్చకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చిన గ్రామ ప్రజల అభిమానాన్ని ఎన్నటికీ మరువలేను అని ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు ఉన్న అన్ని విధాలుగా అండగ వుంటు ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,గ్రామ సర్పంచ్ సురేందర్ సింగ్,ఎంపీటీసీ పుష్పవతి, కొల్లాపూర్ మార్కెట్ యాడ్ మాజీ ఛైర్మన్ రామచంద్ర రెడ్డి,ఉమ్మడి మండల మాజీ జెడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్,మండల సీనియర్ నాయకులు బిచుపల్లి యాదవ్,గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



## మహానంది దేవస్థానం భూముల కొలతలకు సర్వేయర్లను కేటాయించండి

**టీ మీడియా, డిసెంబర్ 31, మహానంది:**

మహానంది దేవస్థానానికి చెందిన భూములను కొలతలు వేయడానికి ఇద్దరు సర్వేయర్లను ఏర్పాటు చేయాలని ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ట్రస్టు బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి,ఏఈఓ మధు, ధర్మకర్తలు మల్లికార్జునరావు, వీరభద్రుడు నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిని కోరారు. ఆదివారం జాయింట్ కలెక్టర్ మహానంది, బండి ఆత్మకూరు మండలాల్లోని నవనంది పుణ్య క్షేత్రాలను కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఈవో ,చైర్మన్ దేవస్థానానికి చెందిన భూములపై సమగ్ర సర్వే చేయించి భద్రతను కల్పించాలని కోరారు. ఇందుకు జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ సర్వేయర్లను కేటాయిస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట మహానంది తహసిల్దార్ జనార్దన్ శెట్టి ,డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో శివప్రసాద్, ఆలయ పర్యవేక్షకులు ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహానందిలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శిల్పా

**టీ మీడియా, డిసెంబర్ 31, మహానంది:**



మహానంది క్షేత్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదివారం పరిశీలించారు.ఎమ్మెల్యే తన సొంత నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి, పలు సూచనలు చేసి, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి,ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**- తేజస్ నందలాల్ పవర్**

**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా ప్రజలకు ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నంత లక్ష్యాలు ఉన్నంత ఆలోచనతో వనపర్తి జిల్లా ప్రజలు 2024 సంవత్సరంలో అడుగిడుతు వాటిని నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని ఆకాంక్షిస్తూ వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు ఇష్టంగా చదువుతూ చదువుతో ఉన్నంత శిఖరాలను అధిరోహించే విధంగా అంకిత భావం కన బర్చి వనపర్తి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని కోరుతూ ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

**టీ మీడియా, డిసెంబర్ 31, మహానంది:**



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కార్యకర్తలు ఆయాలు మహానందిలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 20 రోజులకు చేరుకుంది.ఆదివారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఓ శుభకార్యానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే శిల్పా టిటిడి కళ్యాణమండపం నుండి బయటికి రాగానే ర్యాలీగా వచ్చిన అంగన్వాడీ కార్యకర్తలు వినతి పత్రాన్ని అందజేసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ. 26వేలకు పెంచేలా ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. 20 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా తమను ఎవరు పట్టించుకోవడంలేదని, అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి, అంగన్వాడీలను అపహస్యం పాలు చేశారని, దీనిని మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయి న్యాయం చేయాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, నా మీద నమ్మకం ఉంచాలని,అంగన్వాడీలను కోరారు. రాబోయే ఎన్నికల్లో తమకు ఓటు వేయాలని న్యాయం చేస్తామని అంగన్వాడీలకు తెలిపారు.

## సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ గా

## - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ

**టీ మీడియా, డిసెంబర్ 31, వనపర్తి బ్యూరో :**



భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డి. నారాయణ ను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సూచనతో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ వారు కేంద్ర సెన్సార్ ఫిలిం బోర్డ్ సభ్యులుగా రెండు సంవత్సరాల కాలానికి నియమించినట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నారాయణ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వనపర్తి జిల్లాలో బిజెపి పార్టీ విస్తారణకు కృషిచేసిన నన్ను గుర్తించి నాకు కేంద్ర సెన్సార్ ఫిలిం బోర్డ్ మెంబర్గా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు జి, కిషన్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు డా. రాజ వర్ధన్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి బోసు పల్లి ప్రతాప్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు



**-3నప్రారంభించనున్న ముఖ్యమంత్రి**

**టీ మీడియా, డిసెంబర్ 31, అమరావతి:**

జనవరి 3వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాకినాడలో పర్యటించనున్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి సీఎం జగన్ బయలుదేరనున్నారు. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్‌లో బహిరంగ సభలో పాల్గని వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం తాడేపల్లికి తిరుగు ప్రయాణం కానున్నారు.ప్రస్తుతం అందిస్తున్న వఅద్ధాప్య పెన్షన్ (వైఎస్సార్ పెన్షన్ కానుక) మొత్తాన్ని రూ.3000కు పెంచుతూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. పెంచిన మొత్తాన్ని జనవరి 1 నుంచి అమలు చేస్తామని పేర్కొంది. గత ఎన్నికల హామీలో భాగంగా పెన్షన్‌ను రూ.3000 ఇస్తామని జగన్ ప్రకటించారు. దీనిలో భాగంగా దశలవారీగా పెన్షన్‌ను పెంచుతూ వచ్చారు ముఖ్యమంత్రి . అలా ప్రస్తుతం రూ.2,750గా వున్న పెన్షన్‌ను రూ.3000కు పెంచారు జగన్. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వున్న పెన్షన్‌దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక కింద వఅద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు , ట్రాన్స్‌జెండర్స్, వితంతువులకు పెన్షన్ అందిస్తూ వస్తున్నారు జగన్.

## కాళేశ్వరంలో కల్లోలం

**మొదటిపేజీ తరువాయి**

మంత్రులు బలంగా నమ్ముతున్నారు. కాళేశ్వరంపై న్యాయవిచారణ జరిపించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే స్వయంగా ప్రకటించారు. ముఖ్యమంత్రితోపాటు కీలక మంత్రులు అందరికీ ఈ విషయంపై మంచి "పట్టు" ఉండటమే కాక, ఈ వ్యవహారంలో నిజం నిగ్గు తేల్చాలన్న పట్టుదల కూడా ఉంది. దీనికితోడు, ఈ వ్యవహారంపై హైకోర్టులో విచారణ కూడా పెండింగ్‌లో ఉంది. ఇదంతా సీరియస్‌గా జరిగితే మాత్రం%ూా% కింగ్‌పిన్ కాంట్రాక్టర్‌కు కష్టకాలం రాకమానదు.! మేనేజ్‌మెంట్ కళలో ఆరితేరిన కింగ్‌పిన్ కాంట్రాక్టర్%ూా% ఈ ముప్పును ఏ విధంగా మేనేజ్ చేస్తారో చూడాలి!